తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 173
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 24-01-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889
JB TV జయభేరి



# మోదీ వేసిన బిగ్ బాంబ్

గతేడాది డిసెంబర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన మాదిగల విశ్వరూ సభకు మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ విన్నపాన్ని తెలుసుకున్న మోదీ.. తర్వాత తన ప్రసంగంలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, ఎస్సీల్లోని వెనుకబడిన వర్గాల ఆవేదనను అర్థం చేసుకున్నామని ప్రకటించారు.

**జయభేరి, హైదరాబాద్, జనవరి23 :**

ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్రం మరో ముందడుగు వేసింది. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నేతృత్వంలో ఐదురుగు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. హోం, న్యాయ, గిరిజన, సామాజిక న్యాయ శాఖల కార్యదర్శులను కమిటీలో సభ్యులుగా నియమించింది. గతేడాది డిసెంబర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన మాదిగల విశ్వరూ సభకు మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ విన్నపాన్ని తెలుసుకున్న మోదీ.. తర్వాత తన ప్రసంగంలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, ఎస్సీల్లోని వెనుకబడిన వర్గాల ఆవేదనను అర్థం చేసుకున్నామని ప్రకటించారు. ఈ సమయంలో మంద కృష్ణ మాదిగ కంటతడి పెట్టారు. మోదీని ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రకటనతో తెలంగాణలో మాదిగల ఓట్లు బీజేపీకి పోలరైజ్ అవుతాయని విశ్లేషకులు అంచనా వేశారు. కానీ, ఎన్నికల తర్వాత ఫలితాలు ఇందుకు భిన్నంగా వచ్చాయి. మోదీ ప్రకటనను మాదిగలే విశ్వసించినట్లు కనిపించలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీ సింగిల్ డిజిట్కే పరిమితమైంది.ఇక తెలంగాణలో ఫలితాలు వ్యతిరేకంగా వచ్చాయని మోదీ ఇచ్చిన మాటను వెనక్కి తీసుకోలేదు. ఎస్సీ వర్గీకరణపై ముందుకే వెళ్లాలని నిర్ణయించారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ కోసం కమిటీ వేస్తామని హైదరాబాద్లోనే ప్రకటించిన మోదీ.. రెండు నెలల తర్వాత జనవరి 19న కమిటీని ప్రకటించారు. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. గతంలో సుప్రీం కోర్టు కూడా ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏడుగురు సభ్యులు రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలని సూచించింది.ఇదిలా ఉండగా మరో నెల రోజుల్లో లోక్సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే మోదీ మళ్లీ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. విశ్లేషకులు కూడా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసి రెండు నెలలవుతోందని, వర్గీకరణ అంశంపై ఇన్నాళ్లూ స్పందించని మోదీ, తాజాగా లోక్సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చే సమయంలో కమిటీ ఏర్పాటు చేయడం రాజకీయ ఎత్తుగడే అన్న చర్చ జరుగుతోంది.ఇదిలా ఉండగా ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ ఈనెల 22న తొలి సమావేశం. 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం ఉంది. ఆరోజు చాలా మంచి రోజు కావడంతో అదే రోజు కమిటీ తొలి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. తొలి భేటీలో సాధారణ అంశాలపై చర్చిస్తారని, వర్గీకరణకు మార్గదర్శకాలు రూపొందించుకుంటారని తెలుస్తోంది

# అయోధ్య మించిపోనుందా!

## బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ తన నివేదికలో అంచనా



**జయభేరి, అయోధ్య జనవరి 23**

అయోధ్య రామ మందిరం కల నెరవేరింది. జన్మస్థలంలోని నిర్మించిన ఆలయంలో మర్యాద పురుషోత్తముడు సాక్షాత్కరించాడు. ఈ క్రమంలో యావత్ భారతీయులు అయోధ్య బాల రాముడిని దర్శించుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఏటా కనీసం ఐదుకోట్ల మంది పర్యాటకులు అయోధ్యను సందర్శించే అవకాశం ఉన్నది. స్వర్ణ దేవాలయం, తిరుపతి ఆలయాలకు వచ్చే భక్తుల సంఖ్యను

మిగతా 2 లో



# 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు

**జయభేరి, హైదరాబాద్, జనవరి 23:**

వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ను నెరవేర్చుతామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం హామీల అమలుపై గాంధీ భవన్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామన్నారు.వచ్చే నెల నుంచి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తామన్నారు. ఇప్పటికే రెండు హామీలను అమలు చేశామని పేర్కొన్నారు. హామీల అమలుపై ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతామని మంత్రి పేర్కొన్నారు.



# ఏకంగా బర్రెలక్కా ఎంపీగా పోటీ..

**జయభేరి, హైదరాబాద్,జనవరి23 :**

బర్రెలక్క ఈ పేరు తెలియని తెలంగాణ ప్రజలు ఉండరేమో.. ఏపీలో కూడా ఆమెకు ఫ్యాన్స్ ఉన్నారు. ఈ మధ్య జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి అందరికి షాక్ ఇచ్చింది. ఒకే ఒక్క వీడియోతో పాపులర్ అయ్యింది బర్రెలక్క. నిరుద్యోగ సమస్య కారణంగా

మిగతా 2 లో

# మేడిగడ్డ బ్యారేజ్ మొత్తం ప్రమాదంలోనే



**జయభేరి, హైదరాబాద్, జనవరి23:**

మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విచారణలో... సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణం... దేశంలోనే భారీ స్కాం జరిగినట్లు గుర్తించింది. 3వేల కోట్లకుపైగా ప్రజాధానం వృథా అయినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నివేదికలో వెల్లడించింది. 3వేల 200కోట్ల ప్రజాధనాన్ని బ్యారేజ్ నిర్మాణం పేరుతో వృథా చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విచారణలో తేలింది. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో అక్రమాలపై మధ్యంతర నివేదికను సిద్ధం చేసింది విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్. వారం రోజుల్లో ప్రభుత్వానికి మధ్యంతర నివేదికను సమర్పించేందుకు రెడీ అవుతోంది. ప్రజాధనం పేరుతో మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించి...ఆటలు ఆడుకున్నారని విజిలెన్స్ నివేదికలో పొందుపర్చింది. నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరు దోషులేనని...ఎన్ని పిల్లర్లు ఎంత బలంగా ఉన్నాయన్నది తేల్చాల్సి ఉందని అభిప్రాయపడింది.మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. బ్యారేజ్లో ప్రస్తుతం ఉన్నపియర్స్ల...11

మిగతా 2 లో

# కవిత v/s పొన్నం

**జయభేరి, హైదరాబాద్, జనవరి23:**

తెలంగాణ రాజకీయాల్లో పూలే విగ్రహ అంశంపై కొత్త వివాదం ప్రారంభమయింది. మొదట కవిత అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం పెట్టాలని స్పీకర్ కు వినతి పత్రం ఇచ్చారు. తర్వాత సోషల్ మీడియాలో డిమాండ్ చేశారు. ఈ అంశంపై మంత్రి పొన్నం కవితపై విమర్శలు చేయడంతో రాజకీయం ప్రారంభమయింది. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్కు భారత జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. స్పీకర్ను కలిసి ఎమ్మెల్సీ కవిత వినతిపత్రం అందజేశారు. జాగృతి ఆధ్వర్యంలో పోరాటం చేసి అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుకున్నామని, ఇప్పుడు అదే స్ఫూర్తితో పూలే విగ్రహం కోసం ఉద్యమిస్తామని చెప్పారు. ఏప్రిల్ 11న పూలే జయంతి లోపు స్పీకర్, ప్రభుత్వం స్పందించి సానుకూల నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఏప్రిల్ 11 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారత జాగృతి ఆధ్వర్యంలో ఇతర బీసీ సంఘాల మద్దతుతో వివిధ కార్యక్రమాలు

మిగతా 2 లో



# ధరణి పోర్టల్ లో అనేక లోపాలు

**జయభేరి, హైదరాబాద్,జనవరి23:**

వీలయినంత తొందరగానే ధరణి సమస్యలపై మధ్యంతర నివేదిక ఇస్తామని కోదండరెడ్డి నేతృత్వంలోని కమిటీ తెలిపింది. మూడోసారి సీసీఎల్ఏలో సమావేశమైన కమిటీ.. అనేక అంశాలపై చర్చించింది. ధరణి పోర్టల్ ప్రారంభం నుంచే అనేక లోపాలు ఉన్నాయని, బాధితులకు ఉపశమనం కల్పించేందుకు మధ్యంతర నివేదిక ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. ధరణి వెబ్ సైట్ లోపభూయిష్టంగా ఉండటంతో...అనేక మంది రైతులు భూ హక్కులు కోల్పోయారని కమిటీ సభ్యులు కోదండరెడ్డి వెల్లడించారు. ఈ పోర్టల్లో పారదర్శకత లేదన్న ఆయన, భూమి యజమానికి తెలియకుండా లావాదేవీలు జరిగాయన్నారు. అనేక తప్పిదాల కారణంగా అన్నదాతలు... రైతుబంధు, ఇతర ప్రభుత్వ రాయితీలను పొందలేకపోయారని స్పష్టం చేశారు. ధరణి బాధితులకు త్వరితగతిన ఉపశమనం కల్పించేందుకు మధ్యంతర నివేదిక ఇవ్వాలని కమిటీ నిర్ణయించిందన్నారు. మరింత లోతైన అధ్యయనం చేయకుండా ముందుకు వెళ్లలేమని తెలిపారు. పోర్టల్ సమస్యలతో పాటు దానితో ముడిపడి ఉన్న అన్ని శాఖలతో చర్చించి సమగ్రమైన నివేదిక సిద్ధం చేయాల్సి ఉందని వెల్లడించింది.వాస్తవికతకు అద్దం పట్టేలా భూరికార్డుల కంప్యూటరైజ్ చేయాల్సిన అవసరం ఉంటుందని ధరణి కమిటీ తెలిపింది. ధరణిలో ఒక సమస్యకు మరో సమస్యకు పొంతన లేకుండా ఉన్నాయని, ధరణి ప్రారంభం నుంచే అనేక లోపాలు ఉన్నాయని, ధరణి వల్ల భూ హక్కు హరించిపోయిందని చెప్పింది. రానున్న రోజుల్లో జిల్లా

మిగతా 2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

మొదటిపేజీ తరువాయి

## ధరణి పోర్టల్ లో అనేక లోపాలు

కలెక్టర్లతో పాటు వ్యవసాయ, రిజిస్ట్రేషన్ శాఖలతో కూడా సమావేశమవుతామని కమిటీ తెలిపింది. అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజల్లోకి వెళ్లి, సమగ్రంగా అధ్యయనం చేశాకే ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని వెల్లడించింది. ధరణి వచ్చిన తర్వాత వెంటనే పనులు జరగడం బాగానే ఉన్న, పారదర్శకత కొరవడిందన్నారున ఇదొక పెద్ద సమస్యగా పేర్కొన్న కమిటీ, మరింత లోతైన అధ్యయనం చేయాలని నిర్ణయించింది.భూములు కంప్యూటరైజ్డ్ అంటే వాస్తవికతకు అద్దం పట్టాలని, ధరణిపై చాలా కేసులు హైకోర్టులో పెండింగ్లో ఉన్నాయని కమిటీ తెలిపింది. ధరణి సబ్జెక్టుపై అవగాహన కలిగిన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొంటామని, భూ యజమానికి తెలియకుండా భూ లావాదేవీలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించింది. పోర్టల్ పేరు ఏదైనా హక్కుదారి పేరు ఆన్లైన్లో ఉంటే అతనికి చట్టం పరంగా హక్కు ఉన్నట్లేనని, ధరణి కోసం పగడ్బందీగా చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వీటిని రెండు, మూడు అంచెలుగా పూర్తి చేయాలని కమిటీ భావిస్తోంది. ధరణి పోర్టల్ వల్ల భవిష్యత్తో ఎలాంటి సమస్యలు రాకుండా, చాలా సునిశితంగా చర్చించినట్లు కమిటీ తెలిపింది. మరోవైపు భూముల వివరాలను దాచి పెట్టుకునేందుకు ధరణిలో రైట్ టు ప్రైవసీ అప్షన్ కూడా ఉంది. దీనికి సంబంధించిన బటన్ నొక్కితే సంబంధిత భూముల వివరాలు పోర్టల్లో సాధారణంగా కనిపించవు. సాఫ్ట్వేర్ నిర్వహించే వ్యక్తులు, తహసీల్దారు, రెవెన్యూ ఉన్నతాధికారులు మాత్రమే కనిపిస్తాయి. అంది కూడా లాగిన్లోకి వెళ్లి చూడాల్సి ఉంటుంది. ఈ తరహా వెసులుబాట్లను ఆసరాగా చేసుకొని కొందరు అక్రమాలకు పాల్పడినట్లు సర్కార్ భావిస్తోంది. హైదరాబాద్ చుట్టు పక్కల జిల్లాల్లో ప్రభుత్వ భూములు చేతులు మారాయి. ఏదో ఒక ఉత్తర్వును ఆధారంగా చేసుకొని అధికారుల సహకారంతో వారి పేరుతో ఆన్లైన్ చేయించుకున్నట్లు తెలుస్తోంది. ధరణిలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తామని ఇప్పటికే స్పష్టం చేసింది. ఓ జిల్లా అధికారి 89 లావాదేవీలను ఆన్లైన్ చేయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. కొత్త ప్రభుత్వం అక్రమాలు జరిగినట్లుగా భావిస్తున్న సర్వే నంబర్లును ఇందులో ఉండటంతో తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం.

## మేడిగడ్డ బ్యారేజ్...

పియర్స్ బాగా దెబ్బతిన్నట్లు విజిలెన్స్ తేల్చింది. దెబ్బతిన్న పియర్స్ మరమ్మతులు చేసినంత మాత్రాన...బ్యారేజీకి ఎలాంటి గ్యారెంటీ లేదని స్పష్టం చేసింది. లొకేషన్ నుంచి మొదలుకుని డిజైన్, నిర్మాణం, నాణ్యత నిర్వహణ వరకు అంతా గందరగోళంగా ఉందని విజిలెన్స్ తేల్చింది. పియర్స్కు ఉన్న సిమెంట్...తక్కువ కాలంలోనే సిమెంట్ పోయిందని విజిలెన్స్ తేల్చింది. గడ్డర్ల వద్ద పగుళ్లు, ఉపయోగించిన స్టీల్స్ చూస్తే నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపింది. ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం బ్యారేజ్ ప్రమాదంలో ఉందని అనుమానం వ్యక్తం చేసింది. బ్యారేజీ కింది భాగంలో 10 టన్నుల బరువుతో ఉన్న సిమెంటు బ్లాక్స్ వంద మీటర్లు దూరం కొట్టుకుపోయాయన్న విజిలెన్స్...బ్యారేజ్ కుంగడం అకస్మాత్తుగా జరిగింది కాదని, రెండు మూడేళ్ల క్రితం నుంచే సమస్య ఉన్నట్లు వెల్లడించింది. వరద ప్రవాహానికి తగ్గట్లు డిజైన్ లేదని, సెంట్రల్ వాటర్ కమిషన్ నుంచి నివేదిక తెప్పించుకోలేదని విజిలెన్స్ తెలిపింది. వరద ఉధృతి అంచనా వేయకుండానే డిజైన్ చేశారని నివేదికలో పొందుపరిచింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ వ్యవహారం ఇప్పుడు తెలంగాణలో చర్చనీయాశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని.. దానికి నిదర్శనమే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపణలు చేస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది రేవంత్ సర్కార్. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. రంగంలోకి దిగిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్ మెంట్ క్షేత్రస్థాయిలోకి వెళ్లి బ్యారేజ్ ను పరిశీలించింది. ఏడో బ్లాక్లోనే కాకుండా అటూ ఇటూ ఉండే 6,8 బ్లాక్లలో కూడా మరిన్ని పియర్స్కు నష్టం వాటిల్లినట్లు అంచనాలు వేస్తున్నాయి. బ్యారేజీ దిగువన ఒక్కొక్కటి 20టన్నుల బరువుతో ఉన్న సిమెంటు బ్లాక్స్ వంద మీటర్లు దాటి కొట్టుకుపోవడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. డిజైన్లో కూడా లోపాలు ఉన్నట్లు భావిస్తున్న అధికారులు, లాగ్బుక్, కాంక్రీటు మిక్సింగ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు కూడా అన్నీ లేవని సంబంధిత ఇంజినీర్లు చెప్పినట్లు తెలిసింది. డ్యామేజ్ అయిన మేడిగడ్డ బ్యారేజ్ పై సంచలన రిపోర్ట్ సిద్ధం చేసింది.

## కవిత v/s పొన్నం

చేపడుతామని ప్రకటించారు. అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావ్ పూలే విగ్రహం ఏర్పాటు అంశంపై ఈ నెల 26న హైదరాబాద్లో రౌండ్టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం పెట్టాలని ఎమ్మెల్సీ కవిత చేసిన డిమాండ్ పై కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు అణగారిన జీవితాల్లో వెలుగుల దారులు పంచిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని.. ఆ మహనీయుడి విగ్రహం అసెంబ్లీ లో ప్రతిష్టించాలని మీరు కోరడం మరీ విడ్డూరమని కవితపై మండిపడ్డారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి లేని మహాత్మా జ్యోతిరావు పూలే గారిని .మీకు ఎరుక చేసిన తెలంగాణ ఓటర్ల చైతన్యానికి వందనమని సెటైర్ వేశారు. అణచివేత కు వ్యతిరేకంగా పూలే సలిపిన పోరాటమే మా ప్రభుత్వానికి ఆదర్శం...అందుకే మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ అని పెట్టుకున్నాం, ప్రజా పాలన అందిస్తున్నామన్నారు. మీ నియంత్రుత్వానికి ఎదురు తిరిగితే ఒక బీసీ మహిళ అని చూడకుండా జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ను ఏడిపించింది మీరు కాదా? బీసీ బిడ్డగా అడుగుతున్నా..మీ నియోజకవర్గంలో ఎంతమంది బీసీలకు మీరు బీసీ మంత్రిగా ఉన్నా..నేను ఉద్యమకారుడినే..అణగారిన వర్గాలకు ఆప్తున్ని, సబ్బండ కులాలకు సోదరుడిని ..మీ పార్టీ అధ్యక్ష పదవి , కార్యనిర్వాహక అధ్యక్ష పదవి , లీడర్ ఆఫ్ అపొజిషన్ బీసీ లకు ఇవ్వగలరా అని ప్రశ్నించారు. పొన్నం విమర్శలపై కవిత సోషల్ మీడియా వేదికగా స్పందించారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి విగ్రహం ఏర్పాటు చేయాలని రాజకీయాలకు అతీతంగా కోరుతుంటే ఎందుకు మీరు రాజకీయ రంగు పులుముతున్నారనిప్రశ్నించారు. అసెంబ్లీలో పూలే గారి విగ్రహం ఏర్పాటు చేయడమే మీకు అభ్యంతరమా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో బడుగులకు స్థానం ఇవ్వరా ? స్ఫూర్తిదాయక వీరులకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే జాగృతి సంస్థ ద్వారా పోరాటం చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయించామని.. ఇప్పుడు కూడా అసెంబ్లీ ఆవరణలో పూలే గారి విగ్రహ ఏర్పాటు కోసం రాజకీయాలకు అతీతంగా మరో పోరాటాన్ని సాగిస్తామని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే మహోన్నతుడు, అణగారిన ప్రజల్లో చైతన్యం నింపిన మహా మనిషి! అందుకే ఏప్రిల్ 11 నాటికి పూలే విగ్రహాన్ని తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని భారత జాగృతి తరుపునే కాకుండా యావత్ తెలంగాణ ప్రజల తరుపున వినమ్రంగా మరోసారి కోరుతున్నానన్నారు. ఈ అంశంపై కవిత వరుస కార్యక్రమాలను ఖరారు చేసుకోవడంతో రాజకీయ వివాదంగా మారే సూచనలు కనిపిస్తున్న.

## ఏకంగా బర్రెలక్కా ..

బర్రెలు కాస్తున్నా అని వీడియో చేసి ఓవర్ నైట్ లో పాపులర్ అయ్యింది. దాంతో ఆమెకు సోషల్ మీడియాలో విపరీతమైన ఫాలోయింగ్ వచ్చింది. బర్రెలక్క అసలు పేరు కర్నె శిరీష. డిగ్రీ పూర్తి చేసిన ఆమె ఉద్యోగం దొరక్క బర్రెలు కాస్తుంది. ఇక తన వీడియో పాపులర్ అవ్వడంతో ప్రజల సమస్యలు తీర్చడానికి అసెంబ్లీలో అడుగు పెట్టాలని నిర్ణయించుకుంది. తెలంగాణ ఎలక్షన్స్ లో కొల్లాపూర్ స్థానం నుంచి పోటీ చేసింది.బర్రెలక్క కు చాలా మంది మద్దతుగా నిలిచారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసి. ప్రచారం కూడా ఆమె విస్తృతంగా చేసింది. కొల్లాపూర్ స్థానం నుంచి పోటీ చేసిన బర్రెలక్క ఓడిపోయింది. ఆమెకుదాదాపు 6000వేల ఓట్లు పడ్డాయి. కానీ ఆమె క్రేజ్ మాత్రం విపరీతంగా పెరిగిపోయింది. ఎన్నికల వేళ బర్రెలక్క పేరు మరుమ్రోగింది. సోషల్ మీడియాలో లక్షల్లో ఫాలోవర్స్ పెరిగారు. చాలా మంది పెద్ద వ్యక్తులు ఆమెకు అండగా నిలిచారు. ఆమె ధైర్యాన్ని మెచ్చుకున్నారు.ఆర్థికంగానూ కొందరు సాయం చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన బర్రెలక్క ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం రెడీ అవుతుందని తెలుస్తోంది. ఎలాగైనా రాజకీయాల్లో ఉండాలని ఫిక్స్ అయిన బర్రెలక్క ఇప్పుడు ఎంపీగా పోటీ చేయడానికి రెడీ అవుతుంది. ఈసారి నాగర్ కర్నూలు నుండి పోటీకి దిగుతానని బర్రెలక్క తెలిపింది. అసెంబ్లీ ఎన్నికలు నేర్పిన పాఠాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి ఆచి తూచి అడుగులేస్తానని తెలిపింది బర్రెలక్క. మరి బర్రెలక్క పార్లమెంట్ ఎలక్షన్స్ లో ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో చూడాలి.

# జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం

- క్రింద వేరుశనగ చిరు సంచుల క్షేత్ర సందర్శన

**జయభేరి, నెక్కొండ జనవరి 23 :**

వ్యవసాయ క్షేత్ర సందర్శనలో బాగంగా దీక్ష కుంట, టి. కే. తండా, సూరిపల్లి, చిన్నకోర్పోలు గ్రామాలు, నెక్కొండ మండలం లో జాతీయ ఆహార భద్రత పథకం క్రింద సరఫరా చేసిన వేరుశనగ మినికిట్ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించిన డి.ఉష, జిల్లా వ్యవసాయ అధికారి, వరంగల్, .పి. సారంగం, కన్సల్టెంట్ (ఎన్ఎఫ్ఎస్ఎం), ఉమ్మడి వరంగల్ జిల్లా , నాగరాజు, రంజిత్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు సందర్శించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది.



**వేరు శనగ :**

- వేరు శనగ పంటలో ప్రస్తుతం ఎకరాకు 200 కిలోల జిప్సంను వేసుకుంటే కాయల సైజు బాగా ఉండి నాణ్యమైన గింజలు వస్తాయి.
- వేరుశనగలో ఆకు ముడత పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 500 మి.లి . లేదా ఎసిఫేట్ 300 గ్రా. 200 లీటర్ల నీటికి చొప్పున కలుపుకొని ఎకరకు చొప్పున పిచికారి చేసుకోవాలి.
- పొగాకు లద్దె పురుగు నివారణకు ఫ్లూబెండమైడ్ 40 మి.లి. ఎకరాకు 200 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి లేదా విషపు ఎరను తయారు చేసుకొని ( వరి తవుడు 5 కిలోలు + బెల్లం అర కిలో + మోనో క్రోటోఫాస్ 500 మి.లీ .) చొప్పున ఎకరాకు కలుపుకొని సాయంత్రం వేళలో పొలంలో చల్లుకోవాలి.

**వేరు శనగ లో కలుపు నివారణ :**

వేరు శనగ విత్తిన 2025 రోజులకు ఇమాజితా పైర్ +ఇమజామాక్స్ (ఒడిస్సి ) 100 గ్రా. లు లేదా ఇమాజితా పైర్ 250 మీ. లి + క్విజాల్ ఫాఫ్ ఈథైల్ 350 మీ. లీ. ఎకరాకు చొప్పున పిచికారీ చేసుకోవాలి.

**వరిలో కాండం తొలుచు పురుగు నివారణ:**

- వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి తీసుకోవడానికి ఎకరాకు 8 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి.
- ఈ లింగాకర్షణ బుట్టలలో2530 మొగరెక్కల పురుగులు వారానికి గమనించినచో నష్టపరిచే స్థాయిగా పరిగణించాలి.
- 20 నుండి 25 రోజుల దశలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు 10 కిలోలు లేదా క్లోరంట్రానిలీ ప్రోల్ 4 జి గుళికలు 4 కిలోలు లేదా కార్టాఫ్ హైడ్రాక్లోరైడ్ ఫోర్ జి గుళికలు 8 కిలోలు ఎకరాకు సమానంగా ఇసుకలో కలుపుకొని పల్చగా నీరు ఉంచుకొని కలిసే విధంగా పిలక దశలో చల్లుకోవాలి.
- లేదా క్లోరంట్రానిలిప్రోల్ 60 మీ.లీ. లేదా కార్టాఫ్ హైడ్రాక్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకున్నచొ అరికట్టవచ్చును.
- లేదా టెట్రానిలి ప్రోల్ 80 మీ లీ. ఎకరాకు ఎకరాకు చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకున్నచొ అరికట్టవచ్చును.

**వరి అగ్గి తెగులు నివారణకు :**

- ట్రైసైక్లజోల్ 120 గ్రా. లేదా ట్రైసైక్లజోల్ +మ్యాంకోజబ్ ( మెర్జర్) 500 గ్రా. లు ఎకరాకు లేదా టేబుకోనాజోల్ +ట్రైఫ్లాక్సీ స్ట్రోబిన్ (నేటివో ) 80 గ్రా. లు ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

**వరిలో కలుపు యాజమాన్యం:**

- ఎకరాకు ప్రెటిలాక్లోర్ + సేఫ్నర్ మందును 600 800 మి.లీ. విత్తిన 35 రోజులలోపు లేదా పైరాజోసల్ఫ్యూరాన్ ఈథైల్ 80100 గ్రా. లేదా బ్యూటాక్లోర్ 11.5 లీ. లేదా ప్రెటిలాక్లోర్ 500 మి.లీ. లేదా ప్రెటిలాక్లోర్ + బెన్సల్ఫ్యూరాన్ మిథైల్ (లండాక్స్ పవర్) లేదా ప్రెటిలాక్లోర్+ పైరాజోసల్ఫ్యూరాన్ ( ఎరోస్) 4 కిలోలు ఇసుకలో కలిపి చల్లాలి.
- ఎకరాకు సైహలోఫాఫ్ పి బ్యూటైల్ 300 మి.లీ. (ఊద, ఒడిపిలి) లేదా విత్తివ 15 రోజులకు లేదా బిస్పైరిబాక్ సోడియం 100 మి.లీ. విత్తిన 20 రోజులకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. బిస్పైరిబాక్ సోడియం వెడల్పాకు గడ్డి జాతిని కూడా అరికట్టును.
- వెడల్పాకు కలుపు నివారణకు 2,4డి సోడియం సాల్ట్ 600 గ్రా. విత్తిన 2530 రోజులకు పిచికారి చేయాలి. పంట దశను, కలుపు రకాన్ని బట్టి కలుపు మందును ఎంచుకోవాలి.
- తుంగ మరియు గడ్డి జాతి కలుపు నివారణకు పెనాక్సులం+ చ్చలాఫ్ బ్యూటీల్ (వివయ/రిపిఒకా) ఎకరాకు 800 మీ.లీ. లీటర్లు చొప్పున పిచికారి చేయాలి.

**2) మొక్కజొన్న:**

- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు మొదటి దశలో వేపనూనె 5 మి.లీ లేదా ఇమామ్యాక్టిన్ బెంజోయేట్ (ప్రోక్లేమ్) 0.4 గ్రా.లేదా స్పైనోసాడ్(ట్రేసర్) 0.3మి.లీ లేదా క్లోరాంట్రనిలిప్రోల్ (కోరాజేన్)0.3 మి.లీ. ఒక లీటరు నీటి చొప్పున కలుపుకొని మొగిలోపల,సుడిలో పడే విదముగా పిచికారి చేసి పురుగును అరికట్టాలి.
- విషపు ఎరను తయారు చేసుకొని సుడిలో వేసుకోవాలి. అంటే ఎకరానికి 10 కిలోల తౌడు, 2 కిలోల బెల్లం తీసుకొని, బెల్లమును 23 లీటర్ల నీటిలో కరిగించి, తరువాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24 గంటలు పులియనిచ్చి అరగంట ముందు ఈ మిశ్రమానికి 100 గ్రాముల థయోడికార్బ్ (లార్విన్) కలిపి మొక్క సుడిలో వేస్తే సమర్థవంతముగా కత్తెర పురుగును అరికట్టవచ్చు అన్నారు.

# బీఆర్ఎస్ ఎంపీ లుగా కొత్త వారికి ప్రాధాన్యం

**హైదరాబాద్,జనవరి23 :**

అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఎన్నికలను చాలెంజింగ్ గా తీసుకుంది. ఆషామాషీగా కాకుండా పూర్తి స్థాయిలో విజయం కోసం ప్రయత్నించాలని నిర్ణయించుకుంది. అందుకే అభ్యర్థుల విషయంలో కేసీఆర్ ప్రత్యేకంగా కసరత్తు చేస్తున్నారు ప్రస్తుతం ఉన్న సిట్టింగ్ అభ్యర్థుల్లో బలంగా ఉన్న ఒకరిద్దర్ని తప్ప అందర్నీ మార్చేయాలనుకుంటున్నారు. దాదాపుగా అందర్నీ కొత్త వారిని దించి ప్రయోగం చేయాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇందు కోసం తటస్థులైన ప్రముఖుల్ని సంప్రదిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ సారి కొన్ని చోట్ల ఊహించని అభ్యర్థులు ఉండే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బీఆర్ఎస్ టిక్కెట్ కోసం ఒక్కో నియోజకవర్గానికి ఐదు నుంచి పది మంది పోటీ పడతారు. కానీ ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీనియర్లు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో ఆసక్తి చూపని వాళ్లను అసలు లెక్కలోకి తీసుకోవడంలేదు. అభ్యర్థులపై ఎలాంటి సూచనలు కూడా ఇవ్వడంలేదు. లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై కేసీఆర్ కసరత్తు చాలాకాలంగా చేస్తున్నారు. అయితే నియోజవకర్గాల సమీక్షల్లో కూడా అభ్యర్థులపై కనీసం హింట్ ఇవ్వడం లేదు. చేవెళ్ల నుంచి రంజిత్ రెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు కానీ.. ఇంకొకరికి సీటు ఖాయం చేయలేదు. చివరికి కేసీఆర్ కుటుంబ సభ్యులకూ టిక్కెట్లు ఖరారు చేయలేదు. చివరికి మెదక్ నుంచి కేసీఆర్ , నిజామాబాద్ నుంచి కవిత పేర్లను కూడా ప్రకటించలేదు. వారిద్దరూ పోటీ చేయడం లేదని తేలిపోయింది. ఇక సిట్టింగ్ స్థానాల్లో అభ్యర్థుల్లో కనీసం ఆరుగురికి ఈ సారి టిక్కెట్ ఇచ్చే చాన్స్ లేదని భావిస్తున్నారు. ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావు పేరును కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే ప్రకటించారు. ఖమ్మంలో పోటీ చేయడానికి ఆయన కంటే బలమైన అభ్యర్థి ఇంక ఎవరూ లేరు. ఆయన పోటీ చేయడం ఖాయమే. నల్లగొండ, భువనగిరి నియోజకర్గాల్లో పోటీకి పార్టీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. గుత్తా సుఖేందర్ తన కుమారుడు పోటీ చేస్తారని చెబుతున్నారు. కానీ ఆయనకు కేసీఆర్ ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఉత్తర తెలంగాణలో కరీంనగర్ బోయినపల్లి వినోద్ కుమార్ పోటీ చేస్తారా లేదా అన్నది కూడా ప్రకటించలేదు. మహబూబ్ నగర్ నుంచి పోటీ చేయడానికి ఇటీవల టీడీపీ నుంచి పార్టీలో చేరిన రావుల చంద్రశేఖర్ రెడ్డి పేరును గతంలో అనుకున్నారు కానీ.. ఎన్నికల ఫలితాల తర్వాత ఇంకా బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలన్న ఆలోచన కేసీఆర్ చేస్తున్నారని అంటున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి 9 మంది లోకసభ సభ్యులు ఉన్నారు. వీరిలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. మిగిలిన వారిలో నాగర్ కర్నూలు ఎంపీ పార్టీకి దూరంగా ఉంటున్నారు. గతంలో ఆయన రేవంత్ రెడ్డిని కూడా కలిశారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్కు ఈ సారి చాన్స్ ఉండదని భావిస్తున్నారు. అందుకే ఆయనకు చాన్స్ లేనట్లే. అదే సమయంలో కొంత మంది కీలక నేతలు, బడా వ్యాపారవేత్తలైన వారు కాంగ్రెస్ తరపున పోటీకి ఆసక్తి చూపుతున్నట్లుగా బీఆర్ఎస్ చీఫ్ అనుమానిస్తున్నారు. ఎవరు ఉన్నా లేకపోయినా అయితే బీఆర్ఎస్ చీఫ్ మాత్రం ఈ సారి బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలని గట్టి పట్టుదలగా ఉన్నారు.



భారత రాష్ట్ర సమితి పేరుతో జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలని భావించిన బీఆర్ఎస్ కు వచ్చే పార్లమెంట్ ఎన్నికలు సవాల్గా మారుతున్నాయి. అసెంబ్లీ ఫలితాలు నిరాశకు గురిచేసినా, పార్లమెంటు ఎన్నికల్లో ఓటమిని అధిగమించేలా మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలన్న లక్ష్యంగా పావులు కదుపుతోన్న గులాబీ దళానికి.. అసలైన సవాళ్లు ఎదురవుతున్నాయి. అందుకే కేసీఆర్ తటస్థ ప్రముఖులపై దృష్టి సారించినట్లుగా చెబుతున్నారు. మల్కాజిగిరి నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేయాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని కూడా పోటీ చేయాలని కోరారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో వ్యాపారవేత్తలు కూడా బీఆర్ఎస్ తరపున పోటీ చేయడానికి సిద్ధంగా ఉండరన్న వాదన వినిపిస్తోంది. లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలు విడివిడిగా జరగాలని కోరుకోవడమే బీఆర్ఎస్ పార్టీకి ముప్పుతిప్పలు తెచ్చి పెడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన మూడు నెలలకే మళ్లీ లోక్ సభ ఎన్నికల యుద్ధం చేయాల్సి వస్తోంది. అదీ కూడా రెండు జాతీయ పార్టీలతో. లోక్ సభ ఎన్నికలంటే జాతీయ పార్టీలకు అడ్వాంటేజ్ ఉంటుంది. ఇలాంటి సమయంలో ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ.. తమకే ఓటు వేయాలని ప్రజల్ని కన్విన్స్ చేయడం అంత తేలిక కాదు. అందుకే పోటీకి అభ్యర్థులు వెనుకాడుతున్నారు. తటస్థ ప్రముఖులు కూడా బీఆర్ఎస్ వైపు చూడటం సమస్యగానే మారుతోంది. బీఆర్ఎస్కు గత ఎన్నికల్లో 9 లోక్ సభ సీట్లు వచ్చాయి. ఈ సారి వాటిని నిలబెట్టుకుంటే గొప్ప విజయం సాధించినట్లే. క్యాడర్ కు నైతిక బలం వస్తుంది. ఆ దిశగా కేసీఆర్ వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. మెదక్ వంటి చోట్ల గెలుపు నల్లేరు మీద నడక అయినప్పటికీ తేలికగా తీసుకోకూడదని డిసైడయ్యారు. ప్రతీ చోటా బలమైన అభ్యర్థుల్ని రంగంలోకి దించేందుకు కసరత్తు చేస్తున్నారు. గ్రేటర్ పరిధితో పాటు నల్లగొండ, పాలమూరు వంటి చోట్ల అనూహ్యమైన అభ్యర్థులు రంగంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉత్తరాంధ్రలో పార్టీలోనే కీలకమైన, ప్రజల్లో ఉండే నేతల్ని బరిలోకి దించుతారని అంటున్నారు. ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉండటంతో.. షెడ్యూల్ రాగానే అభ్యర్థుల్ని ప్రకటించే అవకాశం ఉంది.

## అయోధ్య మించిపోనుందా!

మించిపోతుందని బ్రోకరేజ్ సంస్థ జెఫరీన్ తన నివేదికలో అంచనా వేసింది. విమానాశ్రయం, రైల్వే తదితర మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున ఖర్చు చేయడంతో అయోధ్య దేశంలోనే అతిపెద్ద పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొంది. కొత్త విమానాశ్రయం, రైల్వే స్టేషన్, రోడ్ కనెక్టివిటీ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు 10 బిలియన్లకుపైగా ఖర్చు చేసినట్లు నివేదిక పేర్కొంది. దీంతో నగరంలో కొత్తగా హోటల్స్ ప్రారంభించడంతో ఇతర ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని.. దాంతోపాటు అయోధ్యకు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతందని పేర్కొంది. భారత్లో ఎక్కువగా ఆలయాలను దర్శించుకునేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఈ క్రమంలో భారత్లో మతపరమైన పర్యాటకమే అతిపెద్ద విభాగమని జెఫరీస్ పేర్కొంది.అనేక ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రతి సంవత్సరం 10 నుంచి 30 మంది మిలియన్ల పర్యాటకులను ఆకర్షిస్తాయని తెలిపింది. తాజాగా కొత్తగా నిర్మించిన రామాలయంతో అయోధ్య సైతం గొప్ప పర్యాటక ప్రాంతంగా మారుతుందని పేర్కొంది. జెఫరిన్ నివేదిక ప్రకారం.. కొవిడ్కు ముందు అంటే 201819 సమయంలో పర్యాటకరంగం నుంచి జీడీపీకి 194 బిలియన్ డాలర్లు వచ్చింది. ఇది 203233 నాటికి ఎనిమిది శాతం వృద్ధి చెంది.. 443 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా.ప్రతి యేటా అమృత్సర్ స్వర్ణ దేవాలయాన్ని 3 నుంచి 3.5కోట్ల మంది పర్యాటకులు సందర్శిస్తారు. అలాగే, ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ క్షేత్రమైన తిరుపతి శ్రీవారి ఆలయాన్ని ఏటా 2.53కోట్ల మంది వస్తుంటారు. అలాగే వాటికన్ సిటీకి తొమ్మిది మిలియన్ల మంది పర్యాటకులు వెళ్తున్నారు. ఇక సౌదీ అరేబియాలో ఉన్న మక్కాకు ఏటా 20 మిలియన్ల మంది వచ్చి వెళ్తుంటారు. ఇక ఏటా అయోధ్యను ఐదుకోట్ల మంది పర్యాటకులు సందర్శించే అవకాశం ఉందని జెఫరిన్ అంచనా వేసింది. అయోధ్యలో కొత్త విమానాశ్రయం మొదటి దశ ప్రారంభం కాగా.. పది లక్షల ప్రయాణికులు ఇక్కడి నుంచి రాకపోకలు సాగించే వీలుంటుంది. ఇక రైల్వేస్టేషన్ను రోజుకు 60వేల మంది ప్రయాణికులు వచ్చిపోయేలా విస్తరించారు. ప్రస్తుతం అయోధ్యలో 590 గదులతో దాదాపు 17 హోటల్స్ ఉన్నాయి. కొత్తగా 73 హోటల్స్ను నిర్మిస్తున్నారు. ఇండియన్ హోటల్స్, మారియట్ , విందమ్ హోటల్స్ ఇక్కడ హోటల్స్ను నిర్మించేందుకు యూపీ సర్కారుతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే, ఐటీసీ సైతం అయోధ్యలో కంపెనీకి ఉన్న అవకాశాలను సైతం పరిశీలిస్తున్నది. అలాగే, ఓయో సైతం మరో వెయ్యి గదులను జోడించాలని ప్రయత్నిస్తున్నది. 1,200 ఎకరాల విస్తీర్ణంలో గ్రీన్ఫీల్డ్ టౌన్షిప్ను నిర్మించాలనేది ప్రణాళిక.

## ఆ మధుర స్మృతులు చిరకాలం నిలిచిపోతాయి

**జయభేరి, న్యూ ఢిల్లీ జనవరి 23**

కోట్లాది మంది భారతీయుల కల నెరవేరింది. బాలరాముడి రూపంలో శ్రీరాముడు అయోధ్య కు చేరాడు.. ఆ దివ్య రూపాన్ని చూసిన కోట్ల మంది భక్తులు జై శ్రీరాం అంటూ తన్మయత్వంతో పులకించిపోయారు. సోమవారం పండితులు నిర్ణయించిన దివ్య ముహూర్తాన బాలరాముడి ప్రాణ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోని ప్రధాని మోదీ మంగళవారం ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. జనవరి 22వ తేదీన అయోధ్యలో మనం ఏం చూశామో.. ఆ మధుర స్మృతులు చిరకాలం నిలిచిపోతాయి అంటూ వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో విశేషంగా ఆకట్టుకుంటోంది.సోమవారం మధ్యాహ్నం 12.29 గంటలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. రామ జన్మభూమిలో నూతనంగా నిర్మించిన మందిరంలో శ్రీరామచంద్రుడు బాలావతారంలో కొలువు దీరారు. ఈ కార్యక్రమానికి సినీ, రాజకీయ సహా పలు రంగాలకు చెందిన 8 వేల మంది ప్రముఖులు హాజరయ్యారు. ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో అయోధ్యాపురి విద్యుత్ కాంతుల మధ్య దేదీప్యమానంగా వెలిగిపోయింది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

✍ జయభేరి, ఇల్లందు :

భారతదేశంలో ఒక చరిత్ర ఉన్నటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళ వారం రాహుల్ గాంధీని అస్సాంలోని శంకర్ దేవ జన్మ స్థలికి వెళ్లకుండా నిలువరించడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బుగ్గ వాగు బ్రిడ్జి వరకు నల్ల కండువలు ధరించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి, బుగ్గ వాగు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలోని అన్ని కులాలను, మతాలను కలుపుకొని దేశంలో ఏలాంటి చిన్న విచ్చినం జరగకుండా ఇప్పటివరకు పరిస్థితి వుండే, బిజెపి ప్రభుత్వం అయోధ్య రామ మందిరాన్ని తన సొంత కార్యక్రమంగా రూపొందించుకుందని, బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతూ లాభం పొందాలని చూస్తుందని, భారతదేశపు ప్రజలందరిని కులాలను, మతాలను కలుపుకొని పోయే మంచి చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉన్నదని ప్రజలందరూ గుర్తుంచుకోవాలన్నారు . రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా అస్సాంలోని శంకర్ దేవ జన్మస్థలికి వెళ్లకుండా బిజెపి కార్యకర్తలు చేసిన దౌర్జన్యం, దాడిని నీచమైన చర్యగా భావిస్తున్నామని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో ప్రతి ఒక పౌరుడికి గుళ్ళకు గోపురాలకు వెళ్లే హక్కు ఉందన్నారు . రాహుల్ గాంధీ ని గుడిలోకి వెళ్లకుండా జరిగిన దాడిని ఒక దృశ్చర్యగా భావిస్తున్నామన్నారు. తప్పకుండా రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీకి గుణపాఠం తప్పదని, బిజెపి వాళ్లు చేసే చర్యలన్నీ భారతదేశ ప్రజలందరూ గమనిస్తున్నారని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో



గత ప్రభుత్వం ఏ విధంగా పతనం అయ్యిందో , రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ కూడా పతనం కావడం ఖాయం అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. భారత్ జూడో న్యాయ యాత్ర ద్వారా దేశంలోని సమస్యలను తెలుసుకొని భారతదేశానికి ఏమందించాలనే మంచిని గుర్తించి, చెడును పక్కకు పెట్టి జూడో యాత్ర చేస్తున్నటువంటి రాహుల్ గాంధీపై బిజెపి కార్యకర్తల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామన్నారు. భారత్ జూడో యాత్ర ద్వారా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడని బిజెపి నేతలు , మోడీ భయపడి దేశంలో ఏదో ఒక భయభ్రాతమైన కలకలం లేపాలని ఉద్దేశంతో జూడో యాత్రను విచ్చినం చేయాలని బిజెపి ప్రభుత్వం తప్పుడు ఆలోచన, నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. తప్పకుండా దేశంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలందరూ గమనించాలని , దేశంలోని బడుగు బలహీన ప్రజలందరూ ఆలోచించి బిజెపిని దేశం నుండి బయటకు పంపాలన్నారు. అయోధ్య నిర్మాణాన్ని బిజెపి పార్టీ చేసిందని, రాముడు అంటే బిజెపి, బిజెపి అంటే రాముడని విధంగా ప్రజల్లోకి కార్యక్రమం తీసుకెళ్లిందని, ప్రతి ఒక్కరు దీనిని గమనించి దీనిపై పోరాటం చేయాలన్నారు. దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలాన్ని బిజెపి ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోలేదని భద్రాచలంలో కూడా కొత్త గుడి కట్టి భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, దొడ్డ డానియల్, పులి సైదులు, ఎస్ కే జానీ, జాఫర్, యదలపల్లి అనసూర్య,సుదర్శన్ కోరి, లింగాల జగన్నాథం, చిల్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యలపై పోరాడిన నేత గ్రేసుమణి



✍ జయభేరి, ఇల్లందు :

సీపీఎం పార్టీ లో సీనియర్ నాయకురాలు మహిళా సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా నేత గ్రేసుమణి తృతీయ వర్ధంతి సందర్భంగా స్థానిక లలిత్ కళా మందిర్ ఏరియా లో గల ఆమె స్థూపం వద్ద,మరియు సీపీఎం పార్టీ కార్యాలయం ఎదుట ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ పేద బడుగుబలహీన వర్గాలకు ముఖ్యంగా మహిళా సమస్యలపై అవగాహన తో పని చేసిన అనుభవం ఉన్న నేత గ్రేసుమణి అని అన్నారు. ఆమెకు నివాళులు అర్పించడం అంటే ఆమె ఆశయాలను నడిపినపుడే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు ఆలేటి కిరణ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సభలో మన్యం మోహన్ రావు, కూకట్ల శంకర్, సర్వన్ కుమార్, మాదారపు వెంకటేశ్వర్లు, గ్రేసుమణి భర్త విజయ కుమార్, కూతురు చైతన్య సత్యనారాయణ కోరి,సునీత, వీరయ్య, నల్లి నర్సయ్య, లక్ష్మీ నారాయణ, పుల్లూరి లక్ష్మీ, ఊట్ల రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## శైలజ సేవలు ఎందరికో ఆదర్శం



✍ జయభేరి, టేకులపల్లి :

ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ఆదిములపు శైలజ సేవలు అభినందనీయం అని డీఈవో ఎం. వెంకటేశ్వరచారి అన్నారు. మంగళవారం టేకులపల్లి మండలం బొమ్మనపల్లి జడ్పీ హెచ్ఎస్ లో ఎస్ఏ(ఇంగ్లీష్)గా పని చేసి మృతి చెందిన శైలజ సంస్కరణ సభ పిఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మోతిలాల్ అధ్యతన జరిగిన సభకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శైలజ ఉపాధ్యాయులకు ఆదర్శవంతురాలని, ఎంతో క్రమశిక్షణతో పిల్లలకి పాఠాలు బోధించి విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసేరాని విధి నిర్వహణలో ఎందరినో తీర్చిదిద్దిన ఆమె సేవలు మరువలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాంసింగ్, హెచ్ఎం మంగీలాల్, పీఆర్టీయు నాయకులు డి.వెంకటేశ్వర్లు,బానోత్ రవి,టీ. రవీందర్,శ్రీనివాస్,విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా క్రీడలు

✍ జయభేరి, నల్గొండ :

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో రిపబ్లిక్ డే పురస్కరించుకొని అటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే బాలునాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. బాలు నాయక్ చిన్నారులతో కలిసి కాసేపు కబడ్డీ ఆడి చిన్నారులను ప్రోత్సహించారు.

క్రీడలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండొచ్చని, క్రీడల వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థిని, విద్యార్థినులకు వివరించారు. మన క్రీడాకారులు ప్రపంచ పోటీలలో పథకాలు సాధించడం గర్వ కారణం అని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని అన్నారు. పీ ఈటీ ల సంఖ్యను పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నందున, పీఈటీలుగా రాణించేందుకు క్రీడలు దోహదపడతాయని అన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలు, బోకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్



అల్లంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు, ముక్కముళ్ల వెంకటయ్య, Dr.వేణు దర్ రెడ్డి, యూనుస్ చెవ్వ మల్లికార్జున్ యాదవ్,సురేందర్ రెడ్డి,రామ్ సింగ్ నాయక్, హరికృష్ణ వెంకటయ్య కుమార్, సుభాష్, కృష్ణవేణి, టాలెంట్ స్కూల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ ఎండి అమర్ ఉషన్, పాఠశాల పిటిలు సిహెచ్ రజిత, రామ్ చరణ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి పనులకు శ్రీకారం

- గౌడవెల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..
- పాల్గొన్న జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, జడ్పీటిసి హరివర్ధన్ రెడ్డి

✍ జయభేరి, మేడ్చల్ :

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. మంగళ వారం మేడ్చల్ మండల పరిధిలోని గౌడవల్లి గ్రామంలో పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులకు జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి స్థానిక సర్పంచ్ సురేందర్ తో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆరోగ్యప కేంద్రం మరియు పోస్టాఫీస్, పశువైద్యశాల, పల్లె ప్రకృతివనం,హరితనర్సరీ, గ్రామపంచాయతీ మొదటి అంతస్తు భవనం శంకుస్థాపన, గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు, సిసి రోడ్లు ప్రారంభోత్సవం, ఇతర పనులకు ప్రారంభోత్సవలు చేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో గౌడవెల్లి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని ఈ గ్రామంలో పాలకవర్గం అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేస్తూ ఆదర్శ గ్రామంగా నిలుస్తుందన్నారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన గ్రామ సర్పంచ్ జి సురేందర్ ను జిల్లా పరిషత్ చైర్మన్ రెడ్డి అభినందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి గ్రామ ప్రజల సహకారంతో చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి, మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు వినోద్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు గోపాల్,గ్రామ ఉపసర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భగవాన్ దాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







స్మాల్ సేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్స్, లక్ష్మీనారాయణ నగర్, IDA ఉప్పల్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. స్మాల్ సేల్ ఇండస్ట్రీస్ కి సంబందించి ఏటువంటి ఇబ్బందులు ఉన్నాకూడా దానికి సంబందించి సహాయసహకారములు అందించటానికి ఎర్పాటు చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో S. అలగ్జండర్ ప్రెసిడెంట్, విజయ్, ఆదినారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

✍ జయభేరి, ఉప్పల్



## ఎక్కడా లొంగకుండా బెదరకుండా రాజీలేని పోరాటం చేశారు

✍ జయభేరి, కాప్రా :

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా డివిజన్ నేతాజీ నగర్, నాచారం డివిజన్ లో సుభాష్ చంద్రబోస్ గ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం వెలకట్టలేనిదని, అప్పటి పాలకులు ఎన్నిసార్లు అతనిని లొంగతీసుకోవాలని చూసిన ఎక్కడా లొంగకుండా బెదరకుండా రాజీలేని పోరాటం చేశారని అలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





జలమండలి ప్రధాన కార్యాలయం లో జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వాటర్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేసిన ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

✍ జయభేరి, ఉప్పల్



తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్ సొసైటీ నాచారం X రోడ్, స్కూల్ అడ్మిషన్, రిపబ్లిక్ డే ఇన్విటేషన్ గురించి ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సౌజన్య, టీచర్స్ మాధవిరెడ్డి, ప్రశాంతి, శారద, జ్యోతి, వినీల, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

✍ జయభేరి, ఉప్పల్



jayabheridaily.com
ప్రభాత జయభేరి



# స్ఫూర్తిప్రదాత నేతాజీ

- గుండ్లపోచంపల్లిలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి
- నేతాజీ చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు అమరం మోహన్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మేడ్చల్ బిజెపి కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లిలో మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని నేటి యువత నేతాజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, నాయకులు రవీందర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, కిషన్, మహేష్, శ్రీధర్, కృష్ణా, నరేష్, డేనియల్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి పత్రికలు కృషి చేయాలి

**ప్రభుత్వపీఠం పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన హర్యానా గవర్నర్**



**జయభేరి, జనవరి 23 :**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న సమాచార వాహిని ప్రభుత్వ పీఠం దినపత్రిక భవిష్యత్తులో మరింతగా ముందుకు సాగాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆకాంక్షించారు. మంగళవారం రాంనగర్ లోని తన స్వగృహంలో ప్రభుత్వపీఠం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజాస్వామ్యానికి పత్రికలు పట్టుగోమ్మలని దత్తాత్రేయ అన్నారు. డిజిటల్ ప్రపంచంలో ప్రజలకు వేగంగా సమాచారాన్ని అందించడంలో ప్రభుత్వ పీఠం పత్రిక చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఇదే ఒరవడి కొనసాగిస్తూ మరింత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కళావతి ప్రభుత్వ పీఠం చీఫ్ ఎడిటర్ కౌడే సమ్మయ్య, స్టేట్ కోఆర్డినేటర్ మంగ యాకయ్య, బూడిద నరేందర్, మేడిపల్లి మండల రిపోర్టర్ భూష గణేష్, దయ్యాల శీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి 2024 క్యాలెండర్



**జయభేరి, మేడిపల్లి :**

ఆధ్యాత్మిక భావనల ద్వారానే మనసు ప్రశాంతంగా ఉంటుందని,మనలో చక్కటి ఆలోచనలు వస్తాయని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఆధ్యాత్మిక విశ్వ గురువు, సైంటిఫిక్ సెయింట్ "శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి 2024 క్యాలెండర్"ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, విశ్వస్ఫూర్తి సభ్యులు సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ..... ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడంతో పాటు ఆధ్యాత్మిక భావనలను పెంపొందించుకోవడం ద్వారానే ఆరోగ్యంతో పాటు ఆహ్లాదకరంగా ఉండగలుగుతారని గురువు విశ్వస్ఫూర్తి తెలియచేసారన్నారు. శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి రచనలు నేటి ఆధునిక సమాజ అభ్యుదయానికి, మానవత్వం పెంపొందించడానికి దోహపడ్డాయని తెలిపారు.



**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ సాయి నగర్ కాలనీ నందు సుమారు రూ. 25.00 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, నాయకులు జావీద్ ఖాన్ సాయి నగర్ ప్రెసిడెంట్ సోమయ్య, శ్రీనివాస్, శాంతి కుమారి, బుచ్చి రెడ్డి, మోహన్ రెడ్డి, కరుణాకర్, అంజిరెడ్డి, రాజి రెడ్డి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.**

**జయభేరి, మేడిపల్లి**

# ప్రైవేటు స్కూల్స్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే కోరం కు ఘన సన్మానం

**జయభేరి, ఇల్లందు :**



తమకు ఉన్న మేథో సంపతితో స్వయం ఉపాధి కల్పించుకుని, మరికొందరికి ఉపాధి కల్పిస్తూ ఎందరో మేధావులను తయారు చేస్తున్న ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అభినందనీయులు అని కొని యాడారు ఎమ్మెల్యే కోరం కనకయ్య. స్థానిక ప్రియదర్శిని హైస్కూల్ ఆవరణలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ పెద్ద పెద్ద పట్టణాల్లోని కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివించలేని తల్లిదండ్రులకు తమకు అందుబాటులో ఉన్న ఫీజులతో మంచి ప్రైవేటు విద్యను అందిస్తున్న ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఇల్లెందు నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఎమ్మెల్యే కోరం అన్నారు. రాష్ట్రం లో నిరక్షరాస్యత నిర్మూలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంచి విద్యను అందిస్తున్న ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ కు తన సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య గెలుపుకోసం కష్టపడి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇల్లెందు మున్సిపాలిటీకి అవార్డు లు వచ్చినట్లుగా విద్యా రంగంలోనూ ర్యాంకుల పండే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దామని చైర్మన్ డీవీ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ను ఘనంగా సన్మానించారు. తుమ్మలపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ వెంకటస్వామి, సుంకరబోయిన సత్యనారాయణ, నామా సుధాకర్, ప్రియదర్శిని మహేందర్, అర్వపల్లి రాధాకృష్ణ, దండా రాంచందర్, జక్కుల సర్వేశ్వరరావు, ఒంగూరి శ్రీనివాస్, రామకృష్ణ, అరుణోదయ సుధాకర్, జవహర్ సాయి, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల పదవి కాలం పొడిగించాలని కలెక్టర్ కి వినతి

**జయభేరి, టేకులపల్లి :**



టేకులపల్లి మండలం సర్పంచ్ ల సంఘం కలిసి సర్పంచ్ ల పదవి కాలం పొడిగించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన టేకులపల్లి సర్పంచులు. సర్పంచ్ ల పదవి కాలం తేదీ :02022019నుండి 01022024 వరకు 5 సంవత్సరలు. సర్పంచ్ లకు చెక్ పవర్ ఇచ్చిన తేది 02102019 (8నెలల వరకు చెక్ పవర్ లేదు ) కరోన కాలం మార్చ్ 2020 నుండి 2022 వరకు దాదాపు 2 సంవత్సరాల పదవీకాలం వృధా, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి నిధులు ఎస్ ఎఫ్ సి 25 నెలల నుండి రావట్లేదు. కేంద్ర ఆర్థిక నిధులు సిఎఫ్సి పూర్తిగా 14 నెలలు రాలేదు మిగతా సమయంలో అడపాదడప జమ కావడం జరిగింది. పై అన్ని కారణాల మూలంగా ఆర్థికంగా భారీ నష్టం జరిగిందని నెల నెలకు జమ అయ్యే నిధులు జమ కాకపోవడం వలన చేసిన పనులకు బిల్లు రాకపోగా మెయింటెన్స్ చేయుటకు కూడా నిధులు లేక అప్పులు తీసుకొచ్చి సొంత నిధులతో గ్రామ అభివృద్ధికి అచ్చు చేయడం జరిగిందని సర్పంచులు తెలిపారు.0104 1994 నుండి 31 31996 వరకు ఏ విధంగానైతే అప్పటి సర్పంచులకు రెండు సంవత్సరాల కాలం వరకు పర్సనల్ ఇన్చార్జిగా పదవి పెంచినారు. అదేవిధంగా 8 నెలలపాటు చెక్ పవర్ ఆలస్యంగా వచ్చినందున కరోనా కారణంగా పదవి కాలం దాదాపు రెండు సంవత్సరాలు వృధా అయినందున పెండింగ్ నిధులు వచ్చేవరకు రెండు సంవత్సరాల పదవి కాలం పెంచి తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయవలసిందిగా కలెక్టర్ ని కోరిన సర్పంచులు. సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మాలోత్ రాజేందర్, గొల్లపల్లి సర్పంచ్ లౌడియా శంకర్ , అల్లుడు తండా సర్పంచ్ గల్కు, కొత్త తండా జి సర్పంచ్, మొక్కంపాడు సర్పంచ్, ఆర్ సి పేట సర్పంచ్ కలెక్టర్ ని కలవడం జరిగింది.

# హాస్టల్ లో యువకుడు ఆత్మహత్య

**జయభేరి, మేడ్చల్ :**

సూరారం పి.యస్ పరిధిలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. సూరారం లో బాయ్స్ హాస్టల్లో ఉంటున్న మృతుడు ప్రసన్న (27) గా గుర్తించారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో దినసరి కూలీ గా విధులు నిర్వహిస్తున్న ప్రసన్న ఒరిస్సా వాసి గా గుర్తించారు. రూమ్ లో ఎవ్వరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకొన్న సూరారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

# భువనగిరి మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లపై నెగ్గిన అవిశ్వాస

**జయభేరి, భువనగిరి :**

భువనగిరి మునిసిపాల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కృష్ణయ్య మీద అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాస తీర్మానం అనుకూలంగా.. 31 మంది మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ 16, కాంగ్రెస్ 9, బీజేపీ 6 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. నలుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

**జయభేరి, వరంగల్**

వరంగల్ లో అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జీడబ్ల్యూఎంసి అధికారులు పార్కింగ్ కు అంతరాయం కల్పిస్తున్న షాపింగ్ మాల్స్ పై కొరడా ఝులిపించారు
వరంగల్ చౌరస్తాలో వర్ణం షాపింగ్ మాల్ సైన్ బోర్డ్స్, పార్కింగ్ ప్లేస్ లో వ్యాపార నిర్మాణాలు తొలగించారు. నగరంలో పార్కింగ్ కు అంతరాయం కల్పిస్తే సహించేది లేదని అధికారులు హెచ్చరించారు. అయితే ఇవన్నీ రాజకీయ కక్షసాధింపు చర్యలే నని వ్యాపారులు అరోపించారు.

# కొత్త రేషన్కార్డుల దరఖాస్తులు !

**జయభేరి, హైదరాబాద్, జనవరి 23**

కొత్త రేషన్కార్డుల కోసం ఫిబ్రవరి నెలాఖరులో దరఖాస్తులను తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే కొత్త రేషన్కార్డుల కోసం ఆరు గ్యారెంటీల దరఖాస్తులతోపాటు విడిగా దరఖాస్తు తీసుకున్నారు. కానీ, వాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిసింది. గతంలో మాదిరిగానే మీ సేవ ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇప్పటికే నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసీ) ద్వారా ప్రత్యేక సాఫ్ట్వేర్ను రూపొందించినట్టు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రేషన్కార్డును ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటున్నది.రాష్ట్రంలో చాలా మందికి రేషన్కార్డులు లేకపోవడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా రేషన్కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్కార్డులు ఉండగా 2.86 కోట్ల మంది లబ్ధిదారులన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 6.5 లక్షల కొత్త రేషన్కార్డులను జారీ చేసింది. తద్వారా సుమారు 20 లక్షల మందికి లబ్ధి జరిగింది.

# పేదరికం తగ్గిందా..? తగ్గలేదా..?



దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని గత వారం నీతిఆయోగ్ తాజా నివేదికలో ప్రకటించింది. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత తొమ్మిది సంవత్సరాల్లో ఏకంగా 24.82 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొంది. 202223తో ముగిసిన ఆర్థిక సంవత్సరం నాటికి దేశంలో పేదరికాన్ని తగ్గించామని నివేదికలో వివరించింది. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం దీన్ని వ్యతిరేకిస్తోంది. ఇది కేంద్ర ప్రభుత్వం కుట్ర అంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. కేంద్రంలోని మోడీ సర్కార్ సంక్షేమ పథకాల్లో కోత పెట్టడానికి, ఉచిత రేషన్ ఇవ్వకుండా తప్పించుకోవడానికి ఇలాంటి గిమ్మిక్కులు చేస్తోందని విమర్శలు గుప్పించింది. 202223 నాటికి గత తొమ్మిది సంవత్సరాల్లో అత్యధికంగా ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్లో పేదరికం విశేషంగా తగ్గిందని నీతిఆయోగ్ తాజాగా విడుదల చేసిననివేదికలో వివరించింది.దేశవ్యాప్తంగా పేదరికం 201314 నాటికి 29.17% ఉంటే 202223 నాటికి 11.28 శాతానికి దిగి వచ్చింది. 17.89 శాతానికి పేదరికం తగ్గింది. దీనిపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సోషల్ మీడియా డిపార్టుమెంట్ హెడ్ సుప్రియా శ్రీనాతే బిజెపి సర్కార్పై మండిపడ్డారు. ఈ లెక్కలన్నీ తప్పులతడక. ఇప్పటి వరకు మోడీ సర్కార్ ఆడుతున్న అబద్ధాల సరసన మరో అబద్ధం వచ్చి చేరిందని, ఇది లేటెస్ట్ జుమ్లా అని విమర్శించారు. వచ్చే లోక్సభ ఎన్నికల వరకు ఇలానే బిజెపి అబద్ధాలువల్లే వేస్తుందని ఆమె విమర్శించారు. నీతిఆయోగ్ కూడా వాస్తవాలు దాస్తోందన్నారు. పేదరికం తగ్గిందని చెబుతున్న నీతిఆయోగ్ ఏ ప్రాతిపదికన దీనిపై అధ్యయనం చేసి పేదరికం తగ్గిందన్న అంచనాకు వచ్చిందని ప్రశ్నించారు. నీతిఆయోగ్ నివేదికలో ఇటు ప్రపంచ బ్యాంకు లేదా ఐఎంఎఫ్ ఏ ప్రాతిపదికన లెక్కించిందో ఆ ప్రాతిపదికన తాము లెక్కించి ఈ అంచనాకు వచ్చామని చెప్పలేదని సుప్రియా గుర్తుచేశారు. థర్డ్ పార్టీ స్టోరీలను నీతిఆయోగ్ ముద్రించి నివేదికగా తయారు చేసిందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.నీతిఆయోగ్ పేదరికంపై సర్వే గురించి థర్డ్ పార్టీకి సర్వే చేయమని బాధ్యతలు అప్పగించింది. థర్డ్ పార్టీ ఇచ్చిన నివేదికను నీతిఆయోగ్ ముద్రించి విడుదల చేసింది. వాస్తవానికి చూస్తే ప్రభుత్వం చెప్పే లెక్కలు.. గ్రౌండ్ రియాల్టీ వేరుగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ గణాంకాలను బిజెపి ఎన్నికల్లో తమకు అనుకూలంగా వాడుకోవడానికి మాత్రమే పనికి వస్తుందంటోంది కాంగ్రెస్. నీతిఆయోగ్ సర్వేలో దేశంలో నిరుద్యోగం లేనేలేదంటోంది. వాస్తవానికి చూస్తే దేశంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా ఉంది. నిత్యావసర సరకుల ధరలు చుక్కలనంటాయి. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి. వేతనాలు తక్కువగా ఉన్నాయి. పేదరికం విపరీతంగా పెరిగిపోయిందని కాంగ్రెస్ పార్టీ తన వాదన వినిపిస్తోంది. వాస్తవానికి చూస్తే ప్రభుత్వం పేదరికాన్ని నిర్మూలించామని చెప్పి పేదలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు ఎగ్గొట్టడానికి చేస్తున్న ప్రయత్నమని కాంగ్రెస్ చెబుతోంది.నీతిఆయోగ్ నివేదిక ప్రకారం ప్రస్తుతం 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. కాబట్టి వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందవు. ఎందుకంటే వారి ఆదాయం పెరిగింది. వారికి ఇక నుంచి సబ్సిడీలు అందవు. ఉచిత రేషన్ లభించదు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఇస్తున్న ఉచితాల నుంచి వారు దూరంగా కావాల్సి వస్తుందని శ్రీనాతే అన్నారు. నీతిఆయోగ్ నివేదికను అడ్డుపెట్టుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆయాచితంగా లబ్ధిపొందాలనే కుట్ర దీని వెనుక దాగి ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ మాత్రం దేశంలో పేదరికం తగ్గలేదని తమ వాదన వినిపిస్తోంది. దీనికి వారు చెబుతున్న కారణాల ఇలా ఉన్నాయి. ఒకవేళ దేశంలో ఏకంగా 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని చెబుతున్న ప్రభుత్వం వాస్తవానికి చూస్తే దేశంలో వినియోగం ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. ఒకవేళ పేదరికం 11.7% తగ్గిందనుకుంటే ఇక దేశంలో పేదలు కేవలం 15 కోట్లు మంది మాత్రమే ఉన్నట్లు లెక్క. మోడీ సర్కార్ దేశంలోని 80కోట్ల మందికి ఉచిత రేషన్ ఎందుకు ఇస్తోందని ప్రశ్నిస్తోంది. ఇక నీతి ఆయోగ్ నివేదికను థర్డ్ పార్టీ ఎవ్వరు ఆమోదించడం లేదు. వాస్తవానికి ప్రపంచ బ్యాంకు లేదా ఐఎంఎఫ్లు పేదరికాన్ని కొలిచే ప్రమాణం ప్రకారం కొలవకుండా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ప్రాతిపదికన కొలిచి పేదరికం నిర్మూలించామని గొప్పలు చెబుతోందని కాంగ్రెస్ పార్టీ బిజెపిపై విమర్శలు గుప్పిస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ వాదన విషయానికి వస్తే యుపిఎ ప్రభుత్వ హయాంలో 27 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తెచ్చామని దీన్ని ప్రపంచబ్యాంకు కూడా ఆమోదించిందని గుర్తు చేసింది. అప్పుడు థర్డ్ పార్టీ గణాంకాలను ప్రపంచబ్యాంకు కూడా ఆమోదించిందని గుర్తు చేసింది. మోడీ ప్రభుత్వం మాత్రం ఈ గణాంకాలు చూపించి తమ డబ్బా తామే కొట్టుకుంటోందని ఎద్దేవా చేస్తోంది. నీతిఆయోగ్ నివేదిక ప్రకారం చూస్తే మోడీ ప్రభుత్వం అన్నీ రంగాల్లో ఘోరంగా విఫలమైందని సాక్ష్యాలతో సహా రుజువైందని చెబుతోంది. పది సంవత్సరాల నుంచి పేదరికం నిర్మూలన గురించి ఆలోచించకుండా అబద్ధాలు వల్లే వేసుకుంటూ పోతోందని కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోడీ సర్కార్పై ధ్వజమెత్తింది. నీతిఆయోగ్ పేదరికం నిర్మూలనకు సంబంధించి ప్రధానంగా మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుంది. వాటిలో ఆరోగ్యం, విద్య, పోషకాహారం, దీంతో పాటు పిల్లలు, గర్భిణిల ఆరోగ్యం, ఎంత వరకు చదువుకుంది. స్కూల్ అటెండెన్స్, వంటగ్యాస్, శానిటేసన్, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటి, స్థిరాస్తులు, బ్యాంకు ఖాతాలను పరిగణనలోకి తీసుకుంది. కాగా మల్టీడైమన్షల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ)ని కొలిచేందుకు మొత్తం 12 అంశాలను నీతిఆయోగ్ పరిగణనలోకి తీసుకుంటే, గ్లోబల్ ఎంపిఐ విషయానికి వస్తే 10 అంశాలను మాత్రం పరిగణనలోకి తీసుకుంటుంది. నీతి ఆయోగ్ నివేదికపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోషల్ మీడియా ప్లాట్ఫాం ఎక్స్ ద్వారా స్పందించారు. నివేదిక పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రోత్సాహకరంగా ఉందన్నారు.దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి బాటలో పట్టించేందుకు తమ కృషి తాజా నివేదిక ద్వారా కనిపిస్తోందన్నారు. భవిష్యత్తులో ప్రతి భారతీయుడి జీవితాలు మరింత మెరుగుపడేందుకు తాము కృషి చేస్తామని మోడీ భరోసా ఇచ్చారు. మరి రాబోయే లోక్సభ ఎన్నికల్లో పేదరికం నిర్మూలన అంశం మోడీ సర్కార్కు ఎంత వరకు ఉపయోగపడుతుంది. మరి కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని తమకు అనుకూలంగా ఎలా మార్చుకుంటుందో వేచిచూడాల్సిందే.

## అలాంటి సినిమాలు చేయనంటున్న తాప్సీ

'డంకీ' చిత్రంతో ఇటీవల చక్కటి విజయాన్ని సొంతం చేసుకొంది పంజాబీ సుందరి తాప్సీ. ప్రస్తుతం సక్సెస్ జోష్‌లో ఉన్న ఈ భామ తన తదుపరి సినిమాల కోసం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'యానిమల్' సినిమా గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. అలాంటి కథలో తాను నటించలేనని పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'ఇతర నటీనటుల వ్యక్తిగత జీవితాల గురించి నేను మాట్లాడను. మనది ప్రజాస్వామ్య దేశం. ఎవరికి నచ్చింది వారు ఎంచుకునే స్వేచ్ఛ ఉంది. నటీనటులందరికి ప్రతిభా పాటవాలతో పాటు కొన్ని బాధ్యతలు ఉంటాయి. వాటిని గౌరవిస్తూ నేను ముందుకు సాగుతాను. వ్యక్తిగతంగా మాత్రం నేను ఆ తరహా కథల్లో నటించలేను' అని చెప్పుకొచ్చింది. రణభీర్‌కపూర్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన 'యానిమల్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను సాధించింది. తండ్రీకొడుకుల అనుబంధం ప్రధానంగా న్యూఏజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే కొందరు మాత్రం ఈ సినిమాపై విమర్శలు చేశారు. హింస పాలు ఎక్కువగా ఉందని, మహిళల గౌరవాన్ని తగ్గించేలా సన్నివేశాలు ఉన్నాయని విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో తాప్సీ చేసిన వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.





## యంగెస్ట్ బాలీవుడ్ నటిగా అనన్యపాండే.. ట్రెండింగ్‌లో వీడియో

బాలీవుడ్‌లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న స్టార్‌కిడ్స్‌లో ఒకరు అనన్యపాండే. చుంకీపాండే కూతురుగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ భామ లైగర్ సినిమాతో తొలిసారి తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే అనన్యపాండే ఖాతాలో అరుదైన ఫీట్ చేరిపోయింది. Paris Haute Couture weekలో భారత డిజైనర్ రాహుల్ మిశ్రా తరపున ప్రాతినిధ్యం వహించిన యంగెస్ట్ బాలీవుడ్ నటిగా నిలిచింది. అనన్యపాండే బ్లాక్ షార్ట్ డ్రెస్‌లో బట్టర్‌ఫ్లై డిజైనింగ్ నెట్‌తో ర్యాంప్‌పై హొయలు పోతూ సందడి చేసింది. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇటీవలే ఈ భామ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటించిన Kho Gaye Hum Kahan డిసెంబర్ 26 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. డెబ్యూ డైరెక్టర్ అర్జున్ వరైన్ సింగ్ డైరెక్టర్ చేసిన ఈ మూవీలో అనన్యపాండే అహనా పాత్రలో నటించింది. అనన్యపాండే ప్రస్తుతం హిందీలో రెండు ప్రాజెక్టులు చేస్తోంది. వీటిలో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ దశలో.. మరొకటి చిత్రీకరణ దశలో ఉంది.



## అదృష్టం కలిసొచ్చేనా?!

దక్షిణాది సినిమాల్లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న మరో ముంబయి ముద్దుగుమ్మ కావ్యా థాపర్. మోడలింగ్ రంగం నుంచి సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఈ భామ రాహుల్ విజయ్ కథానాయకుడిగా నటించిన 'ఈ మాయ పేరేమిటో' అనే చిన్న సినిమాతో తెలుగులో హీరోయిన్‌గా పరిచయమైంది. తర్వాత 'ఏక్ మినీ కథ'లో సంతోష్ శోభన్ సరసన నటించినప్పటికీ అమ్మడికి కొద్దిపాటి గుర్తింపే వచ్చిందని టాక్. ఎందుకంటే ఆ సినిమా థియేటర్ రిలీజ్ కాకుండా నేరుగా ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అయింది. ఆ మధ్య తమిళనాట రెండు మూడు చిత్రాల్లో నటించినప్పటికీ అక్కడా చెప్పుకోదగ్గ విజయం దక్కలేదనేది సినీ విశ్లేషకుల మాట. అయితే కావ్య ట్రాక్ రికార్డు గురించి లెక్కచేయకుండా ఆమెకు రెండు పేరున్న సినిమాల్లో అవకాశం ఇచ్చారు మేకర్స్. అవే 'ఈగల్', 'ఊరి పేరు భైరవకోన'. చిత్రమేమిటంటే ఈ రెండు సినిమాలూ ఒకేరోజు విడుదల కానున్నాయి. సంక్రాంతి బరిలో నుంచి తప్పుకున్న 'ఈగల్' టీమ్ రిలీజ్ డేట్‌ను ఫిబ్రవరి 9కి వాయిదా వేసుకుంది. అంతకన్నా ముందు నుంచే సేమ్ డేట్‌కు 'ఊరి పేరు భైరవకోన' షెడ్యూల్ ప్రకటించింది. ఒకే హీరోయిన్ నటించిన క్రేజీ సినిమాలు ఒకే రోజు విడుదలవుతుండటం యాదృశ్చికమే. గత ఏడాది సంక్రాంతికి ఒకేరోజు వ్యవధిలో శ్రుతిహాసన్ నటించిన 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' విడుదలలై హిట్ కొట్టాయి. ఇప్పుడు ఇదే కోవలో కావ్య నటించిన సినిమాలు వస్తున్నాయి. ఇవి విజయాన్నందుకొని ఆమె కెరీర్‌ను గాడిలో పెడతాయో లేదో చూడాలి.



## హనీమూన్ ఎక్స్‌ప్రెస్.. నిజమా సాంగ్ లాంఛ్

చైతన్యరావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం "హనీమూన్ ఎక్స్‌ప్రెస్". తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత, దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించారు. కళ్యాణి మాలిక్ స్వరపరిచి, సింగర్ సునీత తో కలిసి పాడిన అందమైన ప్రేమ గీతం 'నిజమా' పాటను ఈ రోజు సినీ లెజెండ్ రామ్ గోపాల్ వర్మ విడుదల చేశారు. అనంతరం రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ "నా స్నేహితుడు బాల దర్శకత్వం వహించిన హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రం నుంచి 'నిజమా' పాటను ఇప్పుడే చూసాను, పాట చాలా మెలోడియస్‌గా ఉంది.. చాలా బాగా చిత్రీకరించారు. కెమెరామాన్ పనితీరు, లొకేషన్స్ చాలా బాగున్నాయి. ఈ పాటను నేను విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇప్పుడే కథ విన్నాను, కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ చిత్రం మంచి విజయం సాధించాలన్నారు. దర్శకుడు బాల రాజశేఖరుని మాట్లాడుతూ.. "రామ్ గోపాల్ వర్మతో రెండు హాలీవుడ్ చిత్రాలకు పని చేశాను. బ్యూటీ ఆఫ్ ప్యాషన్ , ఆట అనే రెండు చిత్రాలకు పని చేశానుజ రెండు చిత్రాలు డెవలప్మెంట్ లో ఉన్నాయి. రామ్ గోపాల్ వర్మ చిత్రాలు మా లాంటి దర్శకులకు మంచి స్ఫూర్తి. శివ చిత్రం నాకు దర్శకుడు అవటానికి మంచి స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు ఈ రోజు హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రంతో దర్శకుడిగా ఆయన పక్కన ఉన్నాను. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రం మంచి రొమాంటిక్ కామెడీ సినిమా.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com